

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 25 జూన్ 2025 పేజీలు : 04


# నకిలీ ఈ స్టాంప్‌ల వ్యవహారంలో కేసు దర్యాప్తు ముమ్మరం

- బ్యాంకులకు లేఖలు రాసిన అనంతపురం డిఎస్పీ - నమ్మిన నేతకే నామం పెట్టిన ఎర్రప్పపై విచారణ ముమ్మరం
- మేము కొన్నది 21లక్షల స్టాంపులే అంటున్న ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా - నకిలీ ఈ స్టాంప్‌ల వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేయాలంటున్న వైసిపి



రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఎర్రప్ప అలియాస్ మీసేవబాబు గతంలో కలిసిన పాత చిత్రం




అనంతపురం టూటౌన్ పోలీస్ స్టేషన్



కళ్యాణదుర్గంలోమీసేవ బాబు కేంద్ర కార్యాలయం

**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో**

ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత, కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీకే నకిలీ ఈ స్టాంపులు సృష్టించి మోసం చేసిన బోయ ఎర్రప్ప అలియాస్ మీసేవ బాబును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ ముమ్మరం చేశారు. ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్ కంపెనీ, దాని అనుబంధ సంస్థలకు అవసరమైన ఈ స్టాంపుల కోసం ఎర్రప్ప కుటుంబానికి చెందిన స్టాక్ హోల్డింగ్ కార్పోరేషన్ ఇండియా లిమిటెడ్‌కు ఎంత మొత్తాలు, ఎప్పుడెప్పుడు బ్యాంకు ద్వారా ఇచ్చారన్నది తమకు తెలియజేయాలని అనంతపురం డిఎస్పీ పలు బ్యాంకులకు లేఖలు రాసినట్లు సమాచారం. బ్యాంకుల ద్వారానే నాన్ జుడిషియల్ స్టాంపులు, ఈ స్టాంపులను ఎస్ఆర్‌సి వారు కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించి ఈ స్టాంప్‌లకు కొనుగోలుకు సంబంధించి ఎంత మొత్తం ఎస్ఆర్‌సి, దాని అనుబంధ సంస్థలు సూరజ్ ఇన్‌ఫ్రా, నియో కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ తదితర వాటికి ఈ స్టాంప్‌లు జారీ చేసేందుకు ఎంత మొత్తం ఇచ్చారు అన్నది స్పష్టంగా తెలపాలన్నది పోలీసులు బ్యాంకులకు లేఖ రాసినట్లు తెలిసింది. అదే సమయంలో ఈ స్టాంప్‌లకు సంబంధించి బ్యాంకుల దగ్గర ఉన్న వివరాలను తెలియజేయాలని కూడా ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది. అదే విధంగా మీసేవా బాబు సతీమణి కట్టా భార్గవి ఏజెండుగా ఉండి అందుకు సంబంధించి స్టాక్ హోల్డింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా తరుపున ఈ స్టాంప్‌లు ఎవరెవరికి ఇచ్చారు, అందులో నకిలీవి ఏ ఉన్నాయన్న విషయం కూడా పోలీసు అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఒక్క ఎస్ఆర్‌సి కంపెనీ వారికే కాకుండా ఇతరులకు కూడా నకిలీ ఈ స్టాంప్‌లను ఏమేరకు ఇచ్చారు అన్న కోణంలో దర్యాప్తును ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ డిఐజి విజయలక్ష్మి నేతృత్వంలో కూడా నకిలీ ఈ స్టాంప్‌ల వ్యవహారంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు ఇప్పటికే ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీ వారు కూడా ఇప్పటికే మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేశారు. మళ్లీ ఒకటి రెండు రోజుల్లో మీడియా ముందుకు వచ్చి వాస్తవ విషయాలు చెప్పాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీ, దాని అనుబంధ సంస్థలు వివిధ బ్యాంకుల నుంచి తమ నిర్మాణ పనుల కోసం దాదాపు 9 వందల కోట్ల రూపాయలు రుణం తీసుకునేందుకు అనుమతి పొందాయని అందులో 150 కోట్ల రూపాయలను వివిధ పనుల కోసం రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో అమిలినేని సురేంద్రబాబు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే కావడంతో ఈ స్టాంపుల వ్యవహారం ఇంకా ఎక్కువ ప్రాధాన్యత సంతరించుకుంది. మీసేవ బాబు కుటుంబానికి చెందిన స్టాక్ హోల్డింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారితో ఎస్ఆర్‌సి ఇన్‌ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్ సంస్థకు, దాని అనుబంధ సంస్థలకు మేము కొన్నది దాదాపు 21 లక్షల నాన్ జుడీషియల్ స్టాంపులను మాత్రమే కొనుగోలు చేశామని, అందులో కొన్ని ఒరిజినల్ ఈ స్టాంపులు కూడా ఉండవచ్చని ఎస్ఆర్‌సి డెవలపర్స్ వారు చెబుతున్నట్లు సమాచారం. 100 రూపాయలు విలువ చేసే ఈ స్టాంపులను లక్ష రూపాయలుగా మార్పులు చేసి స్టాక్ హోల్డింగ్ కార్పోరేషన్ మిగతా 4 లో...















# పాదర్శకంగా సెక్టోరియల్ పోస్టుల భర్తీ జరిగేనా?

-గత నోటిఫికేషన్‌లో అర్హులున్నప్పటికీ రద్దు చేయడంతో అనుమానం వ్యక్తం చేస్తున్న టీచర్లు -అనంతపురం జిల్లా విద్యాశాఖలో తీవ్ర చర్చ



పత్రికా ప్రకటన

| S.No. | Category of Post | No. of Posts |
|---|---|---|
| 01 | అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (AMO) | 01 |
| 02 | అసిస్టెంట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (AAMO) కన్నడ | 01 |
| 03 | అసిస్టెంట్ ఆల్టర్నేటివ్ స్కూల్ కోఆర్డినేటర్ (ALESCO) | 01 |
| 04 | Asst. Inclusive Education Coordinator | 01 |
| 05 | అసిస్టెంట్ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ (ACMO) | 01 |
| 06 | అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ (ASO) | 01 |
| | Total | 06 |

http://samagrashikshaatp.blogspot.com website ... Head Master లేదా MEO ద్వారా Attestation ...

Sd/-T.Sailaja
Additional Project Coordinator
APSS, Ananthapuramu

//T.C.F.B.O//

SUPERINTENDENT

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

గత ఏడాది సెక్టోరియల్ పోస్టులు భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా జాబితాను ఎంపిక చేశారు. కానీ ఎంపికైన అభ్యర్థులలో కొందరు అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు రాకపోవడంతో తాజా నోటిఫికేషన్‌లో ఎంపిక ప్రక్రియ పాదర్శకంగా జరుగుతుందా? లేదా? అని పలువురు ఉపాధ్యాయులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో ఖాళీగా ఉన్న సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులకు గత ఏడాది ఆగస్టు 1న జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్‌కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు. అప్పుడు సెక్టోరియల్ (జీసీడీవో, ఏఎంవో), అసిస్టెంట్ సెక్టోరియల్స్ (అసిస్టెంట్ ఏఎంవో జనరల్, అసిస్టెంట్ ఏఎంవో కన్నడ, అసిస్టెంట్ అలెస్కో, అసిస్టెంట్ ఐఈడీ, అసిస్టెంట్ సిఎంవో, ఏఎస్‌వో ) పోస్టులకు 36 మంది అభ్యర్థులు 110 దరఖాస్తులు చేసుకున్నారు. అదే నెల 30న అభ్యర్థుల దరఖాస్తులు, సర్టిఫికెట్స్ పరిశీలన చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డీఈవో, డైట్ ప్రిన్సిపాల్, ఏపీసీ కలిసి అక్టోబర్ 1న ఎంపిక చేసిన 14 మంది అభ్యర్థులను ఇంటార్వ్యులకు ఆహ్వానించారు. అందులో ఒకరు గైరహాజరైయ్యారు. హాజరైన వారిలో ప్రతిభ ఆధారంగా ఆరు మంది అభ్యర్థులను ఎంపిక చేసి డీఈవో ద్వారా జిల్లా కలెక్టర్ సమగ్రశిక్ష స్టేట్ ఎస్పీడీకి పంపించి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు ఎంపిక జాబితాలో ఏఎంవోగా ఆనందభాస్కర్‌రెడ్డి, జీసీడీవోగా కవిత, అసిస్టెంట్ అలెస్కోగా గురుమునికృష్ణ, అసిస్టెంట్ ఏఎంవో( జనరల్)గా ఫణిరాజ్, అసిస్టెంట్ ఏఎంవో (కన్నడ) గా క్రిష్ణప్ప, అసిస్టెంట్ సిఎంవోగా నందకుమార్‌లను ఎంపిక చేశారని తెలిసింది. ఇక అసిస్టెంట్ ఐఈడీ, ఏఎస్‌వో పోస్టుకు అర్హులు లేకపోవడంతో వాటికి ఎంపిక చేయలేదని తెలిసింది. అయితే ఎంపిక జాబితాలో తమ పేర్లు లేవని ఆశవహులు అయిన టీచర్లు తెలుసుకుని వారికి తెలిసిన ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్లి వారిని కూడా పక్కదారి పట్టించి ఎంపికైన వారికి నియామక ఉత్తర్వులు రాకుండా అడ్డుకున్నట్లు విద్యాశాఖలోని పలువురు అధికారులు, ఉద్యోగులు, టీచర్లు చర్చించుకుంటున్నారు. అయితే ఎంపికైన జాబితాలోని నలుగురికి నియామక ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్ర కార్యాలయం నుండి డీఈవోకు షీల్డ్ కవర్‌లో పంపించారు. అప్పుడు ఈ విషయం భయటకు రావడంతో అందులో తమ పేర్లు లేవని తెలుసుకున్న ఆశవహులు అయిన కొందరు టీచర్లు తిరిగి ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్లి అప్పుడు కూడా వారికి పక్కదారి పట్టించి విద్యాశాఖ అధికారిపై ఒత్తిడి చేయించి వాటిని కూడా తాత్కాలికంగా నిలుపుదల చేయించారు. అప్పటి పరిస్థితులను చూసి ఏఎంవోగా ఎన్నికైనా ఆనందభాస్కర్‌రెడ్డి అసంతృప్తితో తనకు ఏఎంవో పోస్టు వద్దని డీఈవోకు రాతపూర్వకంగా రాసిచ్చారు. అంతే కాకుండా అసిస్టెంట్ అలెస్కోగా ఎన్నికైనా గురుమునికృష్ణ కూడా హెచ్ఎంగా పదోన్నతిపై బదిలీ అయ్యారు. మిగిలిన జీసీడీవో, అసిస్టెంట్ ఏఎంవోలు జాయిన్ కావాలని గత వారంలో కలెక్టర్ పేరుతో డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. జీసీడీవో సోమవారం జాయిన్ అయ్యారు. మరొకరు ఒకటి రెండు రోజుల్లో జాయిన్ అవుతారు. ఈ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పాదర్శకంగా నిర్వహించారు.

**మిగిలిన ఆరు పోస్టులకు తాజా నోటిఫికేష్ :** ఖాళీగా ఉన్న ఏఎంవో, అసిస్టెంట్ ఏఎంవో (కన్నడ), అసిస్టెంట్ సిఎంవో, అసిస్టెంట్ అలెస్కో, ఏఎస్‌వో, అసిస్టెంట్ ఐఈడీ పోస్టు భర్తీకి అనంతపురం సమగ్రశిక్ష ద్వారా సోమవారం నోటిఫికేషన్ విడుదల అయ్యింది. ఈనెల 24 నుండి 30వ తేదీ వరకు దరఖాస్తుకు గడువు ఇచ్చారు. అయితే గత నోటిఫికేషన్‌లో ఎంపిక ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించి ప్రతిభ ఆధారంగా అర్హులను ఎంపిక చేశారు. ఆ విధంగానే తాజా నోటిఫికేషన్‌లోకూడా ఎంపిక ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పాదర్శకంగా నిర్వహిస్తారా? లేదా? అన్నది పలువురు టీచర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే జిల్లా కలెక్టర్, డీఈవో, డైట్ ప్రిన్సిపాల్, ఏపీసీ కలిసి నిబంధనల ప్రకారంగా, పాదర్శకంగా నిర్వహించి టీచర్లలో నెలకొన్న అనుమానంను పొగొట్టుతారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

**ఏపీసీ శైలజ వివరణ :** సెక్టోరియల్ పోస్టుల భర్తీ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఇందులో ఎలాంటి ఒత్తిళ్ళకు తలొగ్గమన్నారు. మంగళవారం సాయంత్రం 6:43 గంటలకు ఫోన్ చేస్తే స్పందించలేదు.

# దివ్యాంగులతో అనంతపురంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

- అమరావతిలో సిఎం, డిప్యూటి సిఎం చేతుల మీదుగా అవార్డు సర్టిఫికెట్ అందుకున్న కలెక్టర్, ఎస్‌పి



సిఎం, డిప్యూటి సిఎం చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకుంటున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి




వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు సర్టిఫికెట్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 24 ప్రభాతవార్త**

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 14వ తేదీన అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అత్యధిక సంఖ్యలో దివ్యాంగులతో నిర్వహించిన యోగా కార్యక్రమానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ నందు చోటు లభించింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున దివ్యాంగులతో యోగా కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం జిల్లాలో 2025 జూన్ 14న యోగాంధ్ర 2025 బ్యానర్ కింద, ఒక గంటలోపు అత్యధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్న యోగా సెషన్‌లో చేర్చబడింది. ఇందుకు సంబంధించి సోమవారం సాయంత్రం అమరావతిలోని విజయవాడ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్‌పి పి.జగదీష్‌లు సర్టిఫికెట్ ఆయుష్ విభాగం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అనంతపురం పేరుతో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారు అందచేసిన పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి వై.సత్యకుమార్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కదిరి మున్సిపాలిటీలో సిబ్బంది కొరత

- కీలక శాఖల్లో ఉద్యోగులు లేక సమస్యల తిష్ట




**కదిరి, జూన్ 24 ప్రభాతవార్త**

కదిరి మున్సిపాలిటీలో సిబ్బంది కొరతతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉన్నట్లు మున్సిపల్ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో 36 వార్డులు ఉండగా ఒక లక్ష 25 వేలు పైచిలుకు జనాభా ఉంది. శ్రీ సత్య సాయి జిల్లాలో అతిపెద్ద మున్సిపాలిటీగా పేరు ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం ప్రజలకు ఎల్లవేళలా సమస్యలు తీర్చగల ఉద్యోగుల కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సర్వోత్తర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత రెండు నెలలుగా కదిరి మున్సిపల్ కార్యాలయంలో వివిధ కీలక శాఖలో పనిచేసే ఉద్యోగులు అయినా మేనేజర్, ఆర్ఓ డిఈ, ఇద్దరు ఏఈ, ఒక టీపిఎస్, పట్టణ ప్రణాళికలో ఇద్దరు బిల్ కలెక్టర్, శానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో మున్సిపాలిటీలో పలు వార్డుల్లో ప్రజల సమస్యలు తీర్చే అధికారులు ఉద్యోగులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కదిరి మున్సిపల్ పరిధిలో ఎక్కువ శాతం శానిటేషన్, త్రాగునీరు, తో పాటు మున్సిపల్ పరిధిలోని అక్రమ లేఔట్లు, అక్రమా గృహ నిర్మాణాల జరుగుతున్నాయి. వీటిని పరిమిక్షించాల్సిన అధికారులు లేకపోవడంతో మునిసిపల్ ఆదాయానికి గండి పడుతుంది. అలాగే ఇంటి పన్నులు, వి ఎల్ టి, పేర్లు బదలాయింపులకై వినియోగదారులు ఒప్పంద పత్రాల కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న పట్టించుకునే నాధుడే లేదని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. మరి ముఖ్యంగా కదిరి మున్సిపాలిటీలో కొన్ని హోటల్లు దుకాణాలలో తీవ్ర పారిశుద్ధం లోపించి ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాక ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఇక్కడ కొలువై ఉండడంతో కర్ణాటక తమిళనాడు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులతో కదిరి పురవీధులు కిటికీటా లాడుతుంటాయి. కొన్ని వార్డులలో తీవ్ర పారిశుధ్యం లోపించడంతోపాటు చెత్తాచెదారం పేరుకుపోయి అస్తవ్యస్తంగా మారినట్లు తెలుస్తోంది. పేరుకే అతి పెద్ద మున్సిపాలిటీగా పేరుగాంచిన కదిరిలో పలు కీలక శాఖలో ఉద్యోగుల కొరతతో తమ సమస్యలను ఎవరికి మొరపెట్టుకో వాలో తెలియక ప్రజలు దిక్కుతోచక అల్లాడుతున్నట్లు తెలుస్తోంది. అంతేగాక కదిరి మున్సిపాలిటి రూములలో అద్దెకు ఉన్న నిర్వహిస్తున్న వారికి కొంతమందికి గడువు పూర్తయిన అలాగే కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ సమస్యలన్నీ తీర్చడానికి మున్సిపల్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.

**మున్సిపాలిటీలో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే : కమిషనర్ కిరణ్ కుమార్**



కదిరి మున్సి పాలిటీలు గత కొన్ని నెలలుగా వివిధ పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే అని ఈ విషయం ఇప్పటికే ఉన్నత అధికారులు దృష్టికి, తీసుకెళ్లామన్నారు. వివిధ కీలక శాఖలు ఖాళీగా ఉండటంతో కార్యాలయానికి వచ్చే ప్రజాల సమస్యలు పరిష్కరించడానికి ఇబ్బంది పడుతున్నామన్నారు. సిబ్బంది కొరత విషయాన్ని ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.

# మనవాళ్లే కదా కాపాడేద్దాం....




**అనంతపురం వైద్యం జూన్ 24 ప్రభాతవార్త**

ఏదైనా తప్పు జరిగితే దండించి సరి చేయాల్సింది పోయి మనవాళ్లే కదా కాపాడేద్దాం అనుకునేలాగా ఉంది జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఉన్నతాధికారుల చర్యలు. ఆత్మకూరు సహకార కేంద్ర బ్యాంకులో నకిలీ పట్టాలకు 20 లక్షల రుణ మంజూరు చేసిన వ్యవహారంలో ముగ్గురు మేనేజర్లు ఒక సూపర్వైజర్ హస్తం ఉందని వారిని సస్పెండ్ చేయాలని ఏడీసీసీ బ్యాంకు సీఈఓ సురేఖ రాణి అప్పటి బ్యాంకు పర్సన్ ఇన్చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు ప్రతిపాదించగా, ఆయన ఈ వ్యవహారంలో బ్యాంకు ప్రధాన కార్యాలయ ఉద్యోగుల సహాయ సహకారాలు లేకుండా రుణ మంజూరు చేసి ఉండరని సందేహించి జిల్లా సహకార అధికారి అరుణ కుమారిని విచారణ అధికారిగా నియమించి ఈ వ్యవహారం మొత్తం పై విచారణ చేసి నివేదించాలని సూచించారు. అయితే జిల్లా సహకార అధికారి బ్యాంకులో పూర్తిస్థాయి విచారణ చేసి విచారణ నివేదికను జిల్లా జాయింట్ మిగతా 4 లో...



**జిల్లా సహకార అధికారి నివేదిక ఇంకా అందలేదు...**

ఆత్మకూరు బ్రాంచ్ లో జరిగిన అవకతవకలపై విచారించిన జిల్లా సహకార అధికారి నివేదికను బ్యాంకుకు ఇంకా పంపలేదు ఇప్పటికే పలుమార్లు అడిగినప్పటికీ స్పందన లేదు. ఈ విషయంపై ప్రస్తుత చైర్మన్ కు మేము ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. సురేఖ రాణి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అనంతపురం

## ప్రతిభా పురస్కారాల ప్రధానానికి రండి మంత్రి, ఆర్టీసీ చైర్మన్ కు ఆహ్వానం



పుష్పగుచ్ఛమందిస్తున్న శేఖర్ గౌడ్ తదితరులు

హిందూపురం జూన్ 24 ప్రభాతవార్త

అత్యధిక మార్కులు సాధించిన ఈడిగ విద్యార్థులకు ప్రతి ఏటా అందించే ప్రతిభా పురస్కారాల ప్రధానం కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ ను హిందూపురం ఈడిగ సంఘం ప్రతినిధులు కలిసి విజ్ఞప్తి చేశారు. మంగళవారం విజయవాడలో ఈమేరకు ముఖ్యనేతలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఆహ్వాన పత్రికను ఇచ్చారు. హిందూపురం ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 202425 విద్యా సంవత్సరంలో 10వ తరగతి మరియు 12వ తరగతి నందు అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జూలై 13వ తేదీన ఈడిగ ప్యాలెస్ ఫంక్షన్‌హాల్ నందు పురస్కారాలు అందజేయుటకు నిర్ణయించామని వివరించారు. అదేవిధంగా గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శేఖర్ గౌడ్, సెక్రటరీ వినయ్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ లక్ష్మీపతి, జాయింట్ సెక్రటరీ, దేమకేతేపల్లి సర్పంచ్ తిరుమలేష్ పాల్గొన్నారు.

## ఈ స్టాంపుల కుంభకోణంలో నిజాలు నిగ్గు తేల్చండి

- అవినీతిఅక్రమాలను అరికట్టండి
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్



విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

కళ్యాణదుర్గం, జూన్ 24 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈస్టాంపుల కుంభకోణంలో నిజాలు మీకు తేల్చాలని, ఇలాంటి అవినీతి, అక్రమాలను అరికట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మున్సిపాలిటీ కన్వీనర్ సుధీర్, మండల కన్వీనర్ గోళ్ళ సూరి, బిక్కి హరి, వైసిపి యువజననాయకులు రామాంజనేయ యాదవ్ మాట్లాడుతూ పట్టణం లో మీసేవ కేంద్రాన్ని నిర్వహిస్తున్న బోయ ఎర్రప్ప అలియాస్ మీసేవ బాబు ఈస్టాంపుల విక్రయంలో అందరిని ఎర్రిపప్పలను చేశాడని,రైతులు సామాన్య ప్రజలు కూడా తమఅవసరాలకు ఈస్టాంపులు తీసుకొని మోసపోయారని ఆరోపించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడుగా మెలుగు తూ ఏకంగా ఎమ్మెల్యే సంస్థకు చెందిన ఎస్ ఆర్ సి లావాదేవీలలో కూడా ఈస్టాంపుల వ్యవహారంలో అవినీతి చోటు చేసుకున్నట్లు బహిర్గతమైందని, ఈ వ్యవహారంలో దర్యాప్తు సంస్థలు నిజాయితీగా విచారణ చేసి నిజాలను నిగ్గు తేల్చాలన్నారు. ఈ కుంభకోణంలో నిందితులెవరైన చట్ట పరిధిలో శిక్షించాలని డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం పట్టణంలో చాలాకాలంగా నడిబొడ్డున నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నా యని ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సత్వరంగా పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీరామ్ రెడ్డి మంచినీటి పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి గ్రామాలలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, గణేష్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఆశావాదిలో ప్రయత్నాలు



బోయ నర్సింహులు ఫైల్ ఫోటో

శెట్టూరు. జూన్. 24. ప్రభాతవార్త.

శెట్టూరు మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ తనకు అవకాశం కల్పిస్తే తెలుగుదేశం పార్టీలో తనకు ఓటు హక్కు వచ్చినప్పటి నుంచి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న నన్ను పార్టీ గుర్తించి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్‌గా బీసీ సామాజిక వర్గానికి చెందిన.నాకు అవకాశం ఇస్తే యువత రాజకీయాల్లో ముందుండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధనలో కళ్యాణదుర్గంఎమ్మెల్యే అమినేని సురేంద్రబాబు సంకల్పంతో యువకునిగా అహర్నిశలు కష్టపడుతూ పార్టీని గ్రామస్థాయిలో మరింత లోతుగా తీసుకువెళ్లి స్థానిక సంస్థల్లో తిరుగులేని మెజారిటీ స్థానాలుపార్టీ గెలిచేందుకు కృషి చేస్తానని. యువతకు. అవకాశం కల్పించాలని. ప్రభాతవార్తతో తెలియజేశారు.

## పట్టు వదలని టీడీపీ నాయకులు

### తెగిన రోడ్‌కు సొంత నిధులతో 10వ సారి మరమ్మతులు..

### అభినందిస్తున్న స్థానిక ప్రజలు..

కనేకల్లు జూన్ 24 ప్రభాతవార్త

కణేకల్ టీడీపీ నాయకులు వేదవతి హగిరిలో ఉన్న రోడ్ విషయంలో పట్టువదలకుండా 10 వ సారి సొంతనిధులతో రోడ్ కు మరమ్మత్తు పనులు చేసి అందరి చేత శబాష్ అనిపించుకొన్నారు. కాలువ పైన రోడ్ బంద్ అయినప్పటినుండీ వాహన రాకపోకలు స్థానిక వేదవతిలో కొనసాగుతున్నా యి. కాని గత ఏడాది నుండీ వర్షం వచ్చిన ప్రతి సారి వేదవతి హగిరి పొంగి పొర్లి రోడ్ కొట్టుకుపోవడం జరుగుతు వస్తుంది. దింతో స్థానిక టీడీపీ నాయకులు లాలెప్ప, ఆనంద్, రమేష్, చంద్రశేఖర్గుప్తా,కురుబ నాగరాజు, చాంద్ బాషా ఆధ్వర్యంలో సొంత నిధులతో ఇప్పటికి దాదాపు 10 సార్లు రోడ్ వేసి అందరి చేత శబాష్ అనిపించుకొంటున్నారు. మంగళవారం కూడా తాజాగా తెగిన రోడ్ కు మట్టి వేసి రోడ్ ను మరమ్మాతులు చేసి రోడ్ మార్గాన్ని సుగమానం చేసారు.

## బూదిగుమ్మ రామసాగరంలో చోరీ

బెలుగుప్ప, జూన్ 24 ప్రభాతవార్త



లక్ష్మీదేవిని విచారిస్తున్న పోలీసు అధికారి

బెలుగుప్ప మండల పరిధిలో బూదిగుమ్మ రామసాగ్రంలో సోమవారం రాత్రి లక్ష్మీదేవి ఇంటిలో చోరీ జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల మేరకు గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాసులు, ఉరవకొండ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహానంది, ఎస్ఐలు కలిసి ఆ ఇంటిలో చోరీ జరిగిన విధానంపై ఆరా తీసి క్లూస్ సేకరించారు. ఈ తనిఖీల్లో లక్ష్మీదేవి పోలీసులకు బీరువా పగలగొట్టి 96వేల నగదు, 9 తులాల బంగారం చోరీ జరిగిందని, పోలీసు అధికారులకు తెలియజేసింది. అందులో భాగంగా ముగ్గురు వ్యక్తులు మాస్కు ధరించి లక్ష్మీదేవి నోటిలో గుడ్డలు దురికి కత్తితో భయపడించి, చోరీ చేసినట్లు ఆమె తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని బెలుగుప్ప ఎస్ఐ శివ, వజ్రకరూరు ఎస్ఐ నాగస్వామి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "సర్వీస్ నిబంధనల అమలుతో బదిలీ జరపాలి"



ఈఓఆర్‌డికి వినతి పత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగులు

డి. హిరెహాళ్, జూన్ 24, ( ప్రభాతవార్త )

స్పష్టమైన జాబ్ చార్ట్ జారీ చేసి సర్వీస్ నిబంధనలను అమలుపరిచి బదిలీ ప్రక్రియ కొనసాగించాలని సచివాలయ సిబ్బంది పేర్కొంటూ ఈఓఆర్డి యోగానందుకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం డి.హిరెహాళ్ మండ ల పరిధిలోని 16 పంచాయితీల సచివాలయ సిబ్బంది పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రమును ఈఓఆర్‌డికి అందించి తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సచివాల యాలకు సంబంధించిన అన్ని శాఖల సిబ్బంది కలసి వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామ వార్డు సచివాలయ అన్ని శాఖల ఉద్యోగులకు పదోన్నతి ఛానెల్ కల్పించి, స్పష్టమైన జాబ్ చార్ట్ జారీ చేసి సర్వీస్ నిబంధనలను అమలు చేసి బదిలీ పక్రియ జరపాలని వినతిలో డిమాండ్ చేశారు. బదిలీ ప్రక్రియ సీనియారిటీ, మెరిట్ జాబితాలు విడుదలచేసి సజావుగా పారదర్శ కంగా జరిగేలా ఏఒక్క అభ్యర్థికి నష్టం జరుగకుండా చూడాలని అభ్యర్థించా రు. సచివాలయ ఉద్యోగులకి రావాల్సిన నోషనల్ ఇంక్రిమెంట్, పెండింగ్ అరియర్ తక్షణం క్లియర్ చేయాలని, నోషనల్ ఇంక్రిమెంట్స్ కొరకు ప్రభుత్వం వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని వారు వినతిపత్రంలో అభ్యర్థించారు. రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా ఏర్పడిన మిగులు సిబ్బందిని ప్రభుత్వం ఏ విధంగా వినియోగించుకుంటుంది అనే విషయం పై స్పష్టత ఇవ్వాలని, బదిలీ ప్రక్రియలో ఉద్యోగులు సొంత మండలాల్లో విధులు నిర్వ హించే అవకాశం కల్పించాలని తెలిపారు. మండలంలోని సచివాలయాల్లో విధులునిర్వహిస్తున్న గ్రామ,వార్డు,సచివాలయం ఉద్యోగులు తమ సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారంకు తమ వంతు సహకారం అందించాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ది అధికారికి విన్నవించారు.

## తహసిల్దారుకు వినతి పత్రం అందచేసిన సచివాలయం సర్వేయర్లు



వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జూన్ 24. ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా గ్రామసర్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని సర్వేయర్లు మండల తహసీల్దార్ ఆర్ సుమతి మరియు ఎంపీ డి ఓ రంగనాయకులు కు వినతి పత్రం అందచేసి ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా గ్రామస్థాయి ఉద్యోగులకు సొంత మండలాలలో పోస్టింగ్ అవకాశం ఇవ్వాలనియదేవిడంగా అంతర్ జిల్లాలకు సైతం బదిలీలు కోరుతూ తమ న్యాయ పరమైన విన్నపాలు పరిష్కారం చూపేవరకు పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహిస్తూ శాంతియుతంగా నల్ల బ్రాడ్జిలు ధరించుకొని తమ యొక్క నిరసన కార్యక్రమం తెలి చేయడం జరిగింది.

## ప్రతి ఒక్క గ్రామంలో చెత్త సేకరణ పనులు చేపట్టాలి

బ్రహ్మసముద్రం జూన్ 24 ప్రభాతవార్త





అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పంచాయతీ కార్యదర్శులకు మన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు చెత్త నుండి సంపద తయారీ కేంద్రంవద్ద,గ్రామాలలో ప్రతివీధినుండి చెత్తనుసేకరించాలి అలాచేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నయెడల పంచాయతీకార్యదర్శులకు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు చర్యలుతప్పవని హెచ్చరిక జారీ చేస్తున్న ఎంపీడీవో రంగనాయ కులు సోమవారం ఉదయం 10 గంటలకు ఆకస్మికంగా గుండిగానిపల్లి గ్రామపంచాయతీ తనిఖీచేసిన ఎంపీడీవో రంగనాయకులు సచివాలయ ఉద్యోగులు కూడా ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 5:00 వరకు గ్రామాల్లో ప్రజలు కోసమే పని చేయాలి లేని యడల చర్యలు ఉంటాయి అని ఎంపీడీవో రంగనాయకులు తెలియజేశారు.

## టిడిపి మండల కన్వీనర్‌గా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన ముత్యాల రెడ్డి,

చెన్నేకొత్తపల్లి, జూన్ 24 ప్రభాతవార్త



మండల కన్వీనర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

చెన్నై కొత్తపల్లి మండలం, టిడిపి మండల కన్వీనర్‌గా, ముత్యాల రెడ్డిని, మండల ప్రధాన కార్యదర్శిగా హరియాన చెరువు ముత్యాలు రెండవసారి ఏకగ్రీవం గా, ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంగళ వారం, చెన్నేకొత్తప ల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు చెన్నేకొత్తపల్లి మండల కన్వీనర్ గా రెండవసారి నియమించబడిన, ముత్యాల రెడ్డిని, అలాగే మండల ప్రధాన కార్యదర్శి, హరియన్ చెరువు ముత్యాలు, నియమించబడిన, ఇరువురిని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మరొకసారి అవకాశం ఇచ్చిన, పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు, అందరికీ పేరుపేరునా కృతజ్ఞత వందనాలు తెలియజేశారు.

## పాఠశాలకు మరమ్మత్తులు చేపట్టండి

బెలుగుప్ప, జూన్ 24 ప్రభాతవార్త



వినతిపత్రం అందిస్తున్న జనసేన, బిజెపి నాయకులు

బెలుగుప్ప మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు మరమ్మత్తులు చేపట్టాలని, బిజెపి నాయకులు సుధీర్, మధు, మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ కాలనీలో 1 నుంచి 5 తరగతులు ఉండటం వల్ల పిల్లలు ఆరుబయట కూర్చోవడం చాలా ఇబ్బందిగా ఉందని, తాగునీటి సమస్యను, మరుగుదొడ్ల సమస్యను వెంటనే తీర్చాలని కోరారు. అందులో భాగంగా పాఠశాలకు సంబంధించిన మరమ్మత్తులను వెంటనే చేపడుతామని మండల విద్యాధికారి హరికృష్ణ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మనోహర, అబి తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం

బెలుగుప్ప, జూన్ 24 ప్రభాతవార్త



భోజనం వడ్డిస్తున్న టిడిపి నాయకులు

బెలుగుప్ప మండల కేంద్రంలో కెజిబివి పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యంతో వంటలు చేసి విద్యార్థులకు అందజే



భోజనం తింటున్న విద్యార్థులు, మండల నాయకులు

సినట్లు ఎంపిపి పెద్దన్న, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లి కార్జున తెలిపారు. అనంతరం భోజనాన్ని వారు సైతం రుచి చూశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆరోజు ఎన్నికల్లో చెప్పిన విధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని సన్నబియ్యంతో అందించడం, మంగళవారం రోజు నెరవేరిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన విధానంలో విద్యార్థులకు 2వేలు విలువ చేసే విద్యాసామాగ్రిని అందజేస్తున్నట్లు మండల విద్యాధికారి హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరాత్నభాయి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పశువైద్యాధికారి ఘన సన్మానం

బెలుగుప్ప, జూన్ 24 ప్రభాతవార్త



సన్మానిస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రం లో మంగళవారం పశువైద్య కార్యాలయంలో బదిలీపై వెళ్లిన డాక్టర్ రమేష్‌ను ఘనంగా సన్మానించారు. బదిలీ పై వెళ్లిన రమేష్ మాట్లాడుతూ.. మండలంలో పశువులకు, గొర్రెలకు, మేకలకు ఎంతో పోషక విలువలు అందించే కిట్లను అందించి, అన్ని రకాల వ్యాధులు రాకుండా చూస్తానని తెలిపారు. అందులో భాగంగా బదిలీ అనేది ప్రతి ఒక్కరికి ఉంటుందని, నేను కూడా పెద్ద పప్పూరు మండలానికి వెళ్లినట్లు తెలిపారు. అనంతరం కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ పశువైద్యాధికారి మంజునాథ్ ఈ కార్యక్రమంలో కంచిరాముడు, రాజు, గొర్రెలకాపర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ట్రైనింగ్ కళాశాల ఫార్మసీ ఆఫీసర్ గా మాధవ నియామకం



ఎన్జీవో కార్యాలయంలో అభినందిస్తున్న ఎన్జీవోలు

కళ్యాణదుర్గం, జూన్ 24 ప్రభాతవార్త :

అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కళాశాల ఆసుపత్రి యూనిట్ ఫార్మసీ ఆఫీసర్ గా మాధవ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్జీవో భవన్లో అభినందన సభలో కళ్యాణదుర్గం తాలూకా ఎన్జీవో అధ్యక్షులు చెన్నారెడ్డి మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతంలోని కమ్యూనిటీ వైద్యశాల, ముద్దినాయనపల్లి, శెట్టూరు బ్రహ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో దాదాపుగా 26 సంవత్సరాలు విధులు నిర్వహించి, అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ లోని యూనిట్ హాస్పిటల్ కు ఫార్మసీ ఆఫీసర్ గా ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ బదిలీ అయ్యారని అన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతమైన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సుదీర్ఘకాలం సేవలు అందించడమే కాకుండా దశాబ్దాల కాలం పాటు ఉద్యోగస్తులకు కనీసం భవనం కూడా లేకుండా ఉన్న పరిస్థితుల్లో తన యొక్క కృషి, పట్టుదలతో ఏపీ ఎన్జీవో భవనం ప్రారంభించి పూర్తిచేసి, ఈ ప్రాంత ఉద్యోగస్తుల సమస్యలపై రాజీలేని పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం తాలూకా అసోసియేట్ ప్రెసిడెంట్ ఫజల్ మహమ్మద్ ఉపాధ్యక్షుడు గంగరాజు, మహిళా సంఘ సభ్యులు సుజాత, అచ్చమ్మ, అనంత లక్ష్మి, సుభాషిని , వైద్య ఆరోగ్యశాఖ యూనియన్ నాయకులు జాన్సన్ గంగరాజు పురుషోత్తం వీరశేఖర్ హనుమంత రాయుడు గోవిందరాజులు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంతో నల్లూరు కలుకుంట పెన్నా నది బ్రిడ్జ్ నిర్మాణ పనులు

### చెప్పిన మాట ప్రకారం అనతి కారంలోనే వంతెన పూర్తి చేస్తాం- కాంట్రాక్టర్ ధనుంజయ నాయుడు



వేగంగా వంతెన పనులు జరుగుతున్న దృశ్యం

రొద్దం. జూన్ 24 ప్రభాతవార్త

వంతెన నిర్మాణానికి భూమి పూజ చేసిన రోజే మంచి నాణ్యమైన పనులతో వేగంగా నిర్మాణం చేపట్టి అనతి కాలంలోనే నల్లూరు కల్లుకుంట గ్రామ ప్రజలకు అనతి కాలంలోనే బ్రిడ్జి పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ ధనుంజయ నాయుడు తెలియజేశాడు మాజీ సర్పంచ్ బోయ గోపాల్ తెలియజేస్తూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశానుసారం ఉపాధి హామీ నిధులతో రెండు కోట్ల 80 లక్షల రూపాయలతో ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామని వర్షాకాలంలో గ్రామ ప్రజలకు రైతులకు వ్యాపారస్తులకు స్కూలు విద్యార్థులకు ఈ దారిలో పడే ఇబ్బందుల దృష్ట్యా మంత్రి సవితమ దృష్టికి తీసుకుపోగా పెద్ద మనసుతో మాకు వెంటనే స్పందించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో మాట్లాడి అనుమతులు పొంది అధికారులను పిలిచే వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించడం జరిగింది భూమి పూజ జరిగిన నాటి నుండి ఈరోజు వరకు కాంట్రాక్టర్ ధనుంజయ నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలియజేశారన్నారు.

## సాంకేతిక విద్య నైపుణ్యతను పెంపొందించుకోవాలి

### - డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా

గుత్తి, జూన్ 24 ప్రభాతవార్త



డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా మాట్లాడుతున్న దృశ్యం

మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యార్థులు తమ సాంకేతికత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని గుంతకల్లు రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్‌గుప్తా పేర్కొన్నారు. స్థానిక కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం, వ్యాప్టెక్ కంపెనీ దాదాపు 30 లక్షల అంచనా వ్యయంతో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుబాన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డిఆర్ఎం మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్లను వినియోగించుకొని తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. తమ సంరక్షణ ఆకాంక్షల మేరకు జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మండలంలో 11 గ్రామాల్లో నర్సరీలను మూడు సంవత్సరాల వ్యవధిలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇ ప్రమోద్, డిప్యూటి డిఇఇ మల్లారెడ్డి, ఎంఇఇ రవినాయక్, వ్యాప్టెక్ కంపెనీ ప్రతినిధి రాజీవ్ కాంబోజి, గుంతకల్లు సీనియర్ డిఎంఇ మంగాచారి, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్య ఉపాధి కల్పిస్తుంది

### -సిఐ రామసుబ్బయ్య

గుత్తి, జూన్ 24 ప్రభాతవార్త





సిఐ మాట్లాడుతున్న దృశ్యం

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పాలిటెక్నిక్ విద్య ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని సిఐ రామసుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలతో పారిశ్రామిక రంగంలో తమ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. అదేవిధంగా దుర్వ్యసనాలు, ర్యాగింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా వుండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వికె పద్మావతి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ప్రొఫెసర్ రామచంద్రయ్య, ఏఒ ఇంతియాజ్‌బాష, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన ఎస్ఎస్‌వైవిఎన్ విద్యార్థిని

చిలమత్తూరు, జూన్ 24 ప్రభాతవార్త



ట్రిపుల్ ఐటికి ఎంపికైన ప్రీతిబాయి

చిలమత్తూరు మండలంలోని ఉత్తమ విద్యాబోధనలో అడుగులు వేస్తున్న ఎస్ఎస్‌వైవిఎన్ విద్యాసంస్థకు మరో అరుదైన గౌరవం దక్కింది. పాఠశాలలో ఈ ఏడాది 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచిన నిరుపేద కుటుంబానికి చెందిన పి.ప్రీతిబాయి శ్రీకాకుళం జిల్లా ట్రిపుల్ ఐటిలో చోటు సంపాదించి. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఎస్ఎస్‌వైవిఎన్ విద్యాసంస్థకు ప్రీతిబాయి మరో ఆణిముత్యంలా నిలిచింది. చిలమత్తూరు మండలం అంజలితాండలో నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి ప్రీతిబాయికి ట్రిపుల్ ఐటిలో సీటు రావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని ప్రీతిబాయిని ప్రత్యేకంగా అభినందించారు.

## ఈడిగ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల వేడుకకు ఆహ్వానం

చిలమత్తూరు, జూన్ 24 ప్రభాతవార్త



ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానిస్తున్న దృశ్యాలు



హిందూపురం ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2024 -2025 విద్యాసంవత్సరం లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జూలై 13వ తేదీన ఈడిగ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో పుర స్కారాలు అందచే యుటకు పాలకవ ర్గం ఆమోదించడ మైనది. ఇందులో భాగంగా ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని సంఘం ప్రతినిధులు మంగళ వారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు విజయవాడలో ఏపిఎస్ ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణ, గౌడ కార్పోరేషన్ చైర్మన్ వెంకటగురుమూర్తిలను మర్యాదపూర్య కంగా కలిసి వారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, సెక్రటరీ వినయ్‌కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ లక్ష్మీపతి, జాయింట్ సెక్రటరీ దేమకేతేపల్లి సర్పంచు తిరుమలేష్ పాల్గొన్నారు.

# కూటమి పాలనపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుక్లెట్ విడుదల

కూడేరు, జూన్ 24 ప్రభాతవార్త

కూడేరు మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్లో "కార్పొరేట్లకు వరాలు పేదలకు శాపాలు దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన బుక్లెట్"ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. తెలుగుదేశం నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 2025 జూన్ 12 నాటికి సంవత్సరం పూర్తయి ంది. జగన్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ప్రజలు టిడిపి కూటమికి ఎన్నడూ లేనంత ఘనవిజయం చేకూర్చారు. తమ ఆశలకు తగ్గట్లుగా పాలన లేదని నేడు ప్రజలు పెదవి విరుస్తున్నారన్నారు. టిడిపి జనసేన బీజేపీ శ్రేణులు సైతం సంతృప్తిగా లేరన్నారు. నెలకు 3000 రూపాయలు నిరుద్యో గ భృతి మరియు యువతకు 25 లక్షల ఉద్యోగాలు,మెగా డీఎస్సీ ఫైల్ పై మొదటి సంతకం చేస్తామని, ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సహా యం అందిస్తామని, రైతుకు గిట్టుబాటు ధరల కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తామని ప్రతి మహిళకు నెలకు రూ.1500, 19 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు సంవత్సరానికి రూ.18000 ఇస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 ఎంత మంది ఉంటే అందరికీ, ఇంటింటికి రక్షిత త్రాగునీరు ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్, ఇల్లు లేని ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు ఇంటి స్థలం ఐదు లక్షలతో గృహ నిర్మాణం వంటి హామీలను సంవత్సరము పూర్తయిన అమలు చేయలేదు. వీటితో పాటు 146 రకాల హామీలను కూటమి ప్రభు త్వం హామీలు ఇచ్చింది. ఇప్పటి కైనా వెంటనే ఇచ్చిన హామీలను వేగంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమ ంలో సిపిఎం పార్టీ మండల కార్య దర్శి ఎస్ కరీం సాబ్, మండల నాయకులు కే వెంకటేశులు, మల్లికార్జున, లక్ష్మి దేవి, ఆకులప్ప తదితరులు పాల్గొన్నారు.



బుక్లెట్ను విడుదల చేస్తున్న దృశ్యం

## రైతుల సమస్యలు తీర్చడానికె పొలం పిలుస్తోంది



పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రాప్తాడు, జూన్ 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని గొల్ల పల్లి, ఎం.చెర్లోపల్లి రైతు సేవ కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కృష్ణ చైతన్య రైతులకు అవస రమైన సూచనలు సలహాలు ఇచ్చారు. రైతుపై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విత్తన వేరుశనగ కాయలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ సంబంధించి ఈకేవైసీ పెండింగ్ ఉన్నవారు వెంటనే చేయిం చుకో వాలని రైతులకు ఏ విధమైన సాంకేతిక సలహాలు అవసరమైనా వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. అంతేకాకుండా ఖరీఫ్ కాలంలో సాగు చేసేటువంటి వేరుశనగ, కంది పంటల యొక్క సాగు విధానాలను రైతులకు వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సుజిత, రంజిత, పట్టు శాఖ సాంకే తిక అధి కారి డాక్టర్ భీమిరెడ్డి అంజన్ రెడ్డి, విఎఎ గౌస్ బాష, ఎంపీఈఓ గంగరాజు, రైతులు పాల్గొనడం జరిగింది.

## సిడిపిఓల పనితీరుపై సమీక్ష నిర్వహించిన పిడి నాగమణి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రం లోని ఐసిడిఎస్ కార్యాల యం లోని పిడి ఛాంబర్లో మం గళవారం జిల్లా సిడిపిఓల పని తీరుపై పిడి నాగమణి సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న సిడిపిఓల పనితీరు బాగాలేదని పిడి అన్నారు. అంగన్వాడి సెంటర్లలో ఎంతమంది పిల్లలు వున్నారు, ఎంతమంది గర్భవ తులు వున్నారు, ఎంతమంది బాలింతలు వున్నారు వీరం దరికీ సకాలంలో కోడిగుడ్లు, చిక్కి, పాల ప్యాకెట్లు తదితర తినుబండారాలు సకాలంలో అందించాలని పిడి నాగమణి తెలిపారు. అలాగే మైనర్ బాలికల వివాహాలను పూర్తిగా అరికట్టాల్సిన బాధ్యత మనపైన వుందని ఎవరు ఈ అంశంపైన బాధ్యతారహితంగా ప్రవర్తించరాదన్నారు. హాజరుపట్టికలో పిల్లల తేడా రాకూడదన్నారు. ఇప్పటికే కొంతమంది సిడిపి ఓల పైన ఆరోపణలు వస్తున్నా యని వీటిపైన విచారణ చేపడతామని పిడి నాగమణి తెలిపారు.



సమీక్షిస్తున్న ఐసిడిఎస్ పిడి నాగమణి

## 23 మోటార్ సైకిళ్ల వేలం

అనంతపురం కలెక్టరేట్, జూన్ 24 ప్రభాతవార్త

అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్స్టేషన్లో మంగళవారం 23 మోటార్ సైకిళ్లకు వేలం నిర్వహించినట్లు సిఐ జగదీష్ తెలిపారు. ఈ వేలంలో ప్రభుత్వానికి 1,01,600 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు. ఈ వేలంలో ఎస్ఐ విజయభాస్కర్నాయుడు, విఆర్ఓలు, గుజిరి, మోటార్ సైకిల్ వర్క్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీ ల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

అనంతపురం వైద్యం, జూన్ 24 ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంతో ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి అన్నారు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లలో పనిచేస్తున్న వైద్యా ధికారు లకు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ఇం టిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ కామేశ్వర ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై వైద్యులకు మాతృ మరణములు శిశు మరణములు ఎలా నివారిం చాలో విపులంగా తెలియజేశారు . ఈ కార్యక్రమములో జిల్లా వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి ,డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పి యుగంధర్ ,డా అనుపమా జేమ్స్ , డా శ్రీనివాస్ రెడ్డి, డా విష్ణుమూర్తి, సిబ్బంది డి ఎస్ వి రాజు డిస్టిక్ మేనేజర్ వ్యాక్సిన్స్ స్టోర్, శ్యాముల్ ఎస్తేర్ రాణి ప్రమీల సి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ కామేశ్వర ప్రసాద్

## అనంతపురం జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్కి అభినందనలు

### - వివేకానంద యోగ కేంద్ర, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రాజాశేఖర రెడ్డి

అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ చేతుల మీదుగా 23-6-25వ తేదీ అమరావతిలో అందు కున్న ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు ఎంతో గర్వకారణ మని వివేకానంద యోగా కేంద్రం, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నేతలు పేర్కొ న్నారు. మంగళవారం అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఒకే రోజున అత్యధిక మంది దివ్యాం గుల భాగ స్వామ్యం నమోదు కావడం ద్వారా సాధించిన ఈ ప్రపంచ రికార్డు మన జిల్లా, రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుం దన్నా రు. ఈ మహోన్నత కార్యక్రమంలో యోగా ప్రోటోకాల్ నిర్వహణలో మా వివేకా నంద యోగ కేంద్రం, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాత్ర వహించడం దివ్యాంగులను యోగ చేయడంలో పర్యవేక్షణలో పాల్గొన దం గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. మీ దూరదృష్టి నేతృత్వం, సమావేశత్మక అభివృద్ధికి వివేకానంద యోగ కేంద్ర, యోగాసనా స్పోర్ట్స్ అసోసియే షన్ అధ్యక్షుడు ఎం.రాజాశేఖరరెడ్డి అభినందనలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

## పొలం సాగుకు బహిరంగ వేలం

అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్బోర్డుకు సంబంధించిన బైలు భూములు సాగు చేసుకొనుటకు గుత్తకు జిల్లా మైనార్టీ సంక్షేమ అధజకారి సమక్షంలో ఈ నెల 28న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేయడం జరుగుతుందని పాల్గొన దలచిన వారు రూ.10వేలు ముందుగా చెల్లించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 9966647586లో సంప్రదించాలని వారు కోరారు.

## గ్రామవ్రార్డు సచివాలయంలో పని చేసే ఉద్యోగుల బదిలీల్లో ఎలాంటి పైరవీలకు చోటు ఉండరాదు - డబ్ల్యూఈఈఎ నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

గ్రామ వార్డు సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగుల బదిలీ లలో ఎటువంటి పైరవీలు, అవకతవకలు జరగకుండా, అత్యంత పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా జర పాలని, ర్యాంక్ ప్రకారం సీని యారిటీ జాబితా ప్రకారం మాత్రమే చూడాలని వెల్ఫేర్, ఎడ్యుకేషన్ ఎంప్లాయీస్ అసోషియేషన్ (డబ్ల్యూఈఈఎ) నేతలు గౌరవాధ్యక్షులు సాయినాథ్రెడ్డి, మాసినేని శ్రీపతి, అధ్యక్షులు కురుబ అనిల్, జెనరల్ సెక్రెటరీ సాకే నరేంద్ర, ట్రెజరర్ వై.రవికుమార్లు జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు.



జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ఐఎన్టిఎస్ఓ ఒలింపియాడ్ బహుమతుల పంపిణీ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

ఐఎన్టిఎస్ఓ ఒలింపియాడ్ బహుమతుల పంపిణీ కార్యక్ర మం మొదటి తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలైన విద్యా ర్థులకు (శ్రేణి ఆధారంగా) బహు మతులుగా ల్యాప్టాప్లు, ట్యాబ్ లు, ఇతర బహుమతులు ఎజిఎం సుబ్బారెడ్డి అందజేశారు. అలాగే లంచ్ బ్యాగులు, షోల్డర్ బ్యాగులు, కంపాస్ వంటి పరికరాలను కూడా అందజేశా రు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కె.బి.నేత్రావతి, ప్రాథమిక విభాగ డీన్ శ్రీమతి సుప్రజా, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ, ప్రాథమిక విభాగ ం ఇన్చార్జ్ దేవకృప, అర్షియా తదితర ఉపాధ్యాయులు హాజరయ్యారు.



బహుమతులను పంపిణీ చేస్తున్న దృశ్యం

## అండర్ 19 ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ ఛాంపియన్ అనంతపురం



విజేతగా నిలిచిన జట్టు



హన్సిరెడ్డి

అనంతపురం క్లాక్ టవర్, జూన్ 24 ప్రభాతవార్త:

నెల్లూరులో జరిగిన అనంతపురం అండర్ 19 మహిళల జట్టు ఛాంపియన్లుగా నిలిచి, నాలుగు మ్యాచ్లోనూ గెలిచినందుకు మేము సంతోషిస్తు న్నా ము. అనంతపురం వర్సెస్ కడప మధ్య నెల్లూరులో జరిగిన చివరి లీగ్ మ్యాచ్ టాస్ గెలిచిన అనంతపురం బ్యాటింగ్ ఎంచుకుంది అనంతపురం 50 ఓవర్లలో 253/5 బ్యాటర్ - ఎ. హన్సి రెడ్డి 101 పరుగులు నాటౌట్ 110 బంతుల్లో 416 కెప్టెన్ బి. నేహ - 67 బంతుల్లో 71 పరుగులు 410 బి. ఛాయ శ్రీ - 40 పరుగులు కడప - 50 ఓవర్లలో 163/5 బ్యాటర్ - ఆర్. వింధ్య భారతి 90 బంతుల్లో 57 పరుగులు 49 పి. శ్యంతి - 31 పరుగులు నాటౌట్ బౌలర్లు - బి. చక్రిక - 2/12 నందిని, తేజేశ్వరి, హన్సిరెడ్డి ఒక్కొక్క వికెట్ ఫలితం - అనంతపురం 90 పరుగుల తేడాతో గెలిచింది

## పాఠశాలలకు లైబ్రరీ పుస్తకాలు పంపిణీ..

కూడేరు, జూన్ 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక మాధ్యమిక, ఉన్నత పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల రెండవ విద్యాశాఖ అధికారి సాయి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలో జ్ఞాపక శక్తిని భాషా నైపుణ్యాలను పెంపొందించే వరకు గ్రంథాలయ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు.విద్యార్థులు ఖాళీ సమయంలో సమయాన్ని వృధా చేయకుండా పుస్తక పఠనం చేయడంతో చిన్న వయసులో వారిలో సృజనాత్మక శక్తి పెరిగి వారి మానసిక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వెంకటరమణ,అకౌంటెంట్ ఆంజనేయులు, కుంటెప్ప తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

## యువకుడు దారుణ హత్య

అనంతపురం కలెక్టరేట్, జూన్ 24 ప్రభాతవార్త

అనంతపురంలోని బళ్లారి బైపాస్ అన్న క్యాంటీన్ వద్ద చిదానంద (28) అనే యువ కుడు మంగళవారం దారుణ హత్యకు గురయ్యా డు. మృతుడు చిదానంద గార్లదిన్నె మండలం కోటంక గ్రామ నివాసి. సోమవారం రాత్రి కొం తమంది ఆకతాయిలతో తప్ప తాగిన సమయ ంలో ఈ అఘాయిత్యం జరిగింటుందని పోలీ సులు భావిస్తున్నారు. సంఘ టనా స్థలాన్ని నగర డిఎస్ పి శ్రీనివాసులు, నాల్గవ పట్టణ సిఐ జగదీష్, ఎస్ఐలు చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. వాస్తవాలు దర్యాప్తు చేస్తున్నామని సిఐ జగదీష్ తెలిపారు.



హత్యకు గురైన చిదానంద

## పలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

కూడేరు, జూన్ 24 ప్రభాతవార్త

మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆధ్వర్యంలో కూడేరు మండలం ఇప్పేరు, అంతరగంగ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా రైతు వేరుశెనగ ఫీల్డ్ను సందర్శించారు. పంట సాగు చేసుకునే ముందు విత్తన శుద్ధి గురించి, కలుపు యాజమాన్యం గురించి, కాలానుగుణంగా వచ్చు వ్యాధుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్, ఉద్యాన శాఖ అధికారి యామిని గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బంది, అగ్రికల్చర్ ఇన్సూరెన్సు కంపెనీ ప్రతినిధి ఎర్రిస్వామి, రైతులు పాల్గొన్నారు.



పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# కార్యకర్తలకు భరోసా కల్పిస్తూనే పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్ళండి

### - వైసీపీ అధినేత జగన్మోహన్రెడ్డి దిశానిర్దేశం - తాడేపల్లిలో జగన్మోహన్రెడ్డిని కలిసి పామిడి వీరాంజనేయులు

పామిడి, జూన్ 24 ప్రభాతవార్త

కార్యకర్తలకు భరోసా కల్పిస్తూనే నాయకగణం సమన్వయంతో వ్యవహరిస్తూ పార్టీ నిర్మాణంపై దృష్టిని కేంద్రీకరించి రాబోవు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్ళాలని వైసీపీ శ్రేణులకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఆపార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్, వైసీపీ నేత పామిడి వీరాంజనేయులు మంగళవారం తాడేపల్లిలో జగన్మో హన్రెడ్డిని కలిశారు. అనంతపురం జిల్లా రాజకీయ వ్యవహారాలు, పార్టీ స్థితిగతులపై అడిగి తెలుసుకున్న జగన్మోహన్రెడ్డి రాజకీయాల్లో ఓటమి గెలుపుకు నాంది అని మీరంతా కార్యకర్తలకు అండగా ఉంటూ వారిలో మనోస్థైర్యాన్ని నింపాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని జగన్మోహన్రెడ్డి తెలియ జేసినట్లు పామిడి వీరాంజనేయులు వెల్లడించారు.



జగన్మోహన్ రెడ్డిని కలిసిన పామిడి వీరాంజనేయులు.

## ఎంటిఎస్ ఉపాధ్యాయులకు అన్ని ఖాళీలను చూపించాలి : ఏపీటీఎఫ్ డిమాండ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

మినిమం టైం స్కేల్తో పనిచేస్తున్న ఎంటిఎస్ ఉపాధ్యాయులకు సుదూర ప్రాంతాల్లో జిల్లాలోని బార్డర్ పాఠశాలలలోని ఖాళీలను మాత్రమే చూపించడం అన్యాయమని వారికి న్యాయం చేస్తూ అన్ని మండలాలలో ఏకోపాధ్య పాఠశాలలుగా ఉన్న ప్రతి పాఠశాలలోనూ ఖాళీలుగా చూపించాలని ఏపీటీఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. జిల్లాలోని అనేక ఏకోపాధ్యా ఉపాధ్యాయులు ఉన్న ప్రాథమిక పాఠశాలలకు ఎంటిఎస్ ఉపాధ్యాయులను కేటాయించాలి. దాదాపు 300 పైగా ఖాళీలు ఉన్న మున్సిపల్ పాఠశాలలకు ఎంపీ ఉపాధ్యాయులను కేటాయించాలి. ఉపాధ్యాయులు లేని ప్రాథమికోన్నత పాఠశాలలకు కూడా ఎం టి ఎస్ ఉపాధ్యాయులను కేటాయించాలి. విద్యార్థుల సంఖ్య 50 దాటిన బేసిక్ ప్రాథమిక పాఠశాలలకు ఎంటిఎస్ ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు. ప్రాంతీయ సంచాలకులు పాఠశాల విద్య, కడప, శామ్యూల్కి డిమాండ్లపై ప్రాతినిథ్యం చేయడం జరిగి ంది. ఈ కార్యక్ర మంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరా జుద్దీన్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## భూ కబ్జా దారుల నుండి కాపాడండి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణకి వినతి అందజేసిన బాధితులు

అనంతపురం జూన్ 24: ప్రభాతవార్త

అనంతపురం మండల పరిధిలో ఉన్న కక్కలపల్లి గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 242లోని 3.50ఎకరాల భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణను భూమి బాధితులు వినతి పత్రాన్ని అందజేశారు. గత కొన్ని రోజులుగా మమ్మల్ని భౌతికంగా దాడి చేస్తూ.. చిత్రహింసలకు గురి చేస్తున్నారని కన్నీటి పర్యంతమ య్యారు. వారి నుండి మమ్మల్ని మీరే కాపాడాలని మంగళవారం రాష్ట్ర సిపిఐ కార్యాల యంలో రామకృష్ణ గారిని అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి సి.జాఫర్ ద్వారా కలిసి విన్నవించారు. ఈ విషయాన్ని రామకృష్ణ గారు వెంటనే రాష్ట్ర ఐటి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. న్యాయమైన సమస్యను మీరు పరిష్కరించాలని రామకృష్ణ లోకేష్ ను కోరారు. గతంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పికి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అక్కడ న్యాయం జరగలేదని బాధితులు రామ కృష్ణ దగ్గర వాపో యారు. శాంతి కాముకులైన ఆర్యవైశ్యులపై ఇలాంటి దౌర్జన్యాలు చేయడం సరైనది కాదని రాష్ట్ర సిపిఐ కార్యదర్శి రామ కృష్ణ , జిల్లా సిపిఐ కార్యదర్శి జాఫర్ ఖండించారు.



సిపిఐ రామకృష్ణ కు వినతి పత్రం అందజేస్తున్న భూ బాధితులు

## సమగ్రశిక్ష ఏపిసి శైలజ నిరంకుశ ధోరణి మానుకోవాలి

### - రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ ఉజ్వల్

అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయంలో నిబంధనలకు, జీవోలకు విరుద్ధంగా ఇచ్చిన నోటిఫికేషన్ సవరణ చేయాలని, అడిషనల్ కోఆర్డినేటర్ శైలజ తన నిరంకుశ ధోరణితో తన కులాల వారికి పదవులు కట్టపెట్టాలని, సమగ్ర శిక్షలో సెక్టోరియల్ అసిస్టెంట్ సెక్టోరియల్ నోటిఫికేషన్ ను నిబంధనకు విరుద్ధంగా ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామని రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ ఉజ్వల్ పేర్కొన్నారు. మంగ ళవార ము ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. అనంతపురం సమగ్ర శిక్షలో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరి యల్ నోటిఫికే షన్ పోస్టల్ భర్తీకి నిబంధనకు, జీఓ ఎంఎస్ నెంబర్ 2కు విరుద్ధంగా, ఆ జీవో ప్రకారంగా ఐదు సంవత్సరాల ఫారెన్ సర్వీస్ తర్వాత, సంవ త్సరం విరామం తరువాత ఫారిన్ సర్వీసులోకి రావడానికి అవకాశం ఉందన్నారు.

కానీ సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ తన పై అధికారి జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అయిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబుకు తెలియకుండా , తాము నోటిఫికేషన్ విషయం పై మే ము దీనిపైను అడిగితే నోటిఫికేషన్కు నా అనుమతి లేదన్నారని తెలి పారు. ఏపిసి కొందరిని టార్గెట్ చేసి నిబంధనలను, జీవోను పాటించ కుండా నోటిఫికేషన్ ఇవ్వడం, అధికారం నాకే ఉందని, నేను చెప్పింది మాత్ర మే జరగాలి అన్న విధంగా, నిరంకుశ ధోరణి తో ప్రవర్తించడం జరుగుతోం దన్నారు. కాబట్టి ఏపిసి శైలజ ఇచ్చిన నోటి ఫికేషన్ ను వెంటనే సవరణ చేయా లని, అదేవిధంగా 15 సంవత్సరాలు గా అక్కడే పని చేస్తున్న పర్యవే క్షకులు ఇక్బాల్ అహ్మద్, ఏపీవో నారా యణ స్వామి నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నప్పటికీ వారిని పట్టిం చుకోకుండా, వారిని కాపాడుతూ తన నిరం కుశ పాలనకు వత్తాసు పలుకు తుందని, తన వారికి ఒక రూల్, ఇతరులకు మరొక రూల్ పాటిస్తూ నిరంకుశ ధోరణితో ఈ నోటిఫికేషన్ను విడుదల చేయ డం జరిగిందన్నారు. కావున నిబంధనలు, జీవోలు, రూల్స్ అందరికీ సమానంగా వర్తించే విధం గా, అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామా ంజనేయులు, ఎమ్మెస్ శివ, రాష్ట్ర అధ్యక్షుడు నగేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా సైన్స్ సెంటర్లో ఆర్జెడి శామ్యూల్ను కలసి ఏపీసీ పైన ఫిర్యాదు చేశారు.



రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ ఉజ్వల్



ఆర్జెడికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

## వరదాయపల్లిలో గ్రామసభ

### - సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే జె.సి

పెద్దపప్పూరు, జూన్ 24 ప్రభాతవార్త

మండలంలోని వరదాయ పల్లిలో మంగళవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్రెడ్డి గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలు అడిగి తెలు సుకుని వాటికి పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశి ంచారు. అనంతరం ఎమ్మె ల్యే జె.సి అశ్మిత్రెడ్డి మాట్లాడు తూ డ్రైనేజి సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలో ఎక్కడ సమస్యలు నెలకొన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్ర మంలో మండల అధికారులు, సచివాలయం అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి

## ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్లో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో దాదాపు 250 మంది మహిళలకు అందించే ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాన్ని సద్వియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శివాలయంలో మాసశివరాత్రి పూజలు

తాడిపత్రిటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం మాసశివరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు మహేష్శర్మ, రవిశర్మ, గంగాధర్శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు పంచముఖ కవచంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, చంద్రమోహన్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోనవీరాంజనేయస్వామికి ఆకుపూజలు

తాడిపత్రిరూరల్, జూన్ 24 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీకోనవీరాంజనేయస్వామి ఆల యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవి ధంగా శ్రీరంగనాథస్వామి, శ్రీషిరిడిసాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.

## పాలిటెక్నిక్ ఫలితాల్లో సత్తాచాటిన పావని

అమడగూరు, జూన్ 24 ప్రభాతవార్త

మండలంలోని గాజులపల్లి గ్రామానికి చెందిన ఇడగొట్ట శ్రీనివాసులు కుమార్తె ఇడగొట్ట పావని పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 1032/1100 మార్కులతో సత్తాచాటింది. నిరుపేద కుటుంబానికి చెందిన పావని ఫలితాల్లో సత్తాచాటి ఆణిముత్యంలా నిలిచింది. దీంతో ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, వడ్డెర సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ పావనికి అభినందనలు తెలిపారు.

## ఎంపిపిని పరామర్శించిన రమేష్రెడ్డి, డాక్టర్ అనిల్కుమార్రెడ్డి

తాడిపత్రిటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం ఎంపిపి గుత్తి వెంకటరామిరెడ్డి (బొందలదిన్నె రామయ్య) గత 20 రోజుల క్రితం అస్వస్థతకు గురై అనంతపురం, బెంగళూరులలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం తాడిపత్రికి వచ్చిన బొందలదిన్నె రామయ్యను తాడిపత్రి నియోజకవర్గ వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనదుల రమేష్రెడ్డి, రూపాయి డాక్టర్ అనిల్కుమార్రెడ్డిలు పరామర్శించి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కౌన్సిలర్ రఫీ, వైసిపి నాయకులు వరదాయపల్లి శివారెడ్డిలతో పాటు పలువురు నాయకులు వున్నారు.

## నాగసాధువులచే స్మశానంలో శాంతిపూజలు

తాడిపత్రిటౌన్, జూన్ 24 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్రెడ్డి ఆధ్వర్యంలో నాగసాధువులచే మంగళవారం శాంతి పూజలు నిర్వహించారు. స్మశాన వాటిక సుందరీకరణలో భాగంగా సమాధులను తొలగించిన విషయం విధితమే. ఈ విషయమై తాడిపత్రి పట్టణానికి, పట్టణంలోని ప్రజలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా వుండేందుకు కాశీ నుండి నాగసాధువులను పిలిపించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు క్లాస్వన్ కాంట్రాక్టర్ హరినాథ్రెడ్డి తెలి పారు. పూజల అనంతరం శ్రీబుగ్గరామలింగేశ్వరుడిని దర్శించుకుని స్వామి వారికి పూజలు నిర్వహించారు.



స్మశానంలో పూజల్లో పాల్గొన్న నాగసాధువులు

## విలేకరులను దూషించిన వ్యక్తిపై ఫిర్యాదు

పుట్లూరు, జూన్ 24 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట గ్రామంలో శ్రీకాలభైరవస్వామి ఆల య అర్చకుడు సూర్యప్రకాష్మూర్తిని దేవాదాయశాఖ ఇఒ మురళీకృష్ణ అసభ్యపదజాలంతో దూషించిన విషయంపై పలు పత్రికల్లో ప్రచురించడం జరిగింది. కాగా ఈ విషయాన్ని పూర్తిగా తెలుసుకోకుండా చింతకుంట గ్రామానికి చెందిన ఇంద్రసేనకుమార్ అనే వ్యక్తి పత్రికావిలేకరులపై అసభ్యపదజాలంతో సోషల్ మీడియాలో పోస్టు చేయడంపై మండల పాత్రికేయులు సిఐ సత్య బాబుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ చేసి ఇంద్రసేనకుమార్పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటనరసింహ తెలిపారు.


IN THE COURT OF THE Ist ADDL. DISTRICT JUDGE, ANANTAPURAMU
I.A.NO: 267/2025 in O.S. NO: 73/2016
*Between:*
G.Lakshmi Devi and Others
..Petitioners / Plaintiffs
And
G.Thippamma, and Others
..Respondants/ Defendants
To,
M. Lakshmi Devi Died by L.Rs
**R37:** M.Bhaskar, S/o Late Venkata Ramana
**R38:** J. Rajamma, D/o Late Venkata Ramana W/o J.Raja Gopal
Both are R/at Chintalampalli Village. Guntakal Mandal, Anantapuramu District
పై నెంబరు కేసులో Respondants అయిన మీ హాజరు నిమిత్తం 30-06-2025 వ తేది ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
*(By Order of the Court)*
P.Guru Prasad, V.Manjula, Advocates Ananthapuramu.

